# ఓ రైతుతో మాటా - ముచ్చట

రాత్రి చందర్ రావు అనే రైతు తో మాట్లాడాను. ముందు కొంత బ్యాక్ గ్రౌండ్ ఇవ్వాలి. కొన్ని వారాల కింద మేము **"డయల్ యువర్ విల్లేజ్"** కార్యక్రమంలో రాజేశ్వర్ రావు ZPTC సదాశివనగర్ తో మాట్లాడాము. వారు నిజామాబాదు జిల్లాలో కొన్ని ఊర్లలో రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. ఆ విషయాలను తెలుసుకోవాలని చందర్ రావు కి కాల్ చేశాను. చందర్ రావు జనగాం అనే ఊర్లో రైతు. అది కేవలం 116 కుటుంబాలు ఉన్న చిన్న ఊరు. అక్కడ చెరువులు లేవు, బావులు లేవు, కొండలతో కూడి కేవలం వర్షాధరంతో మెట్ట పంటలు వేస్తారు. ఆ ఊర్లో రిలయన్స్ ఫౌండేషన్ 3 సంవత్సరాల కింద వచ్చి పని మొదలుపెట్టింది. ముందు సర్వే చేసి, రైతు సంఘం ఏర్పాటు చేసారు. ఇప్పుడు అందులో 81 రైతులు ఉన్నారు. ప్రతి రైతు రూ. 200 చెల్లించి సభ్యులవుతారు. ఇప్పటికి ఒక్కో రైతుకి రూ. 50 వేల చొప్పున దాదాపు 40 లక్షల రూ. లు రిలయన్స్ ఆ ఊరిపై ఖర్చు చేసింది.

**రిలయన్స్ ఆ ఊర్లో ఏం చేసింది?**

మొదటగా రైతులు 10m x 8m x 3m లోతు ఇంకుడు గుంటలు తీసి నీళ్ళు నిలవ చేసారు. ప్రతి రైతుకు రిలయన్స్ డీజిల్ మోటార్ ఇచ్చింది. ఇంకా, సోయా పొట్టు తదితర పదార్థాలతో కంపోస్ట్ ఎరువు తయారు చేసారు. రిలయన్స్ వారు అనేక వ్యవసాయ విధానాలు నేర్చుకోవడానికి రైతులకు trainings పెట్టారు. ప్రతి కుటుంబం పోషక ఆహారం తీసుకోవాలని ఏడు రకాల ఆకులు మరియు ఏడు రకాల కూరలు పండించుకునే **"రిలయన్స్ న్యూట్రిషన్ గార్డెన్**", 14 బెడ్లతో తయారు చేసుకోవాలి. తెగుళ్ల నివారణకై ఆయిల్ ఆకులు తదితర ఆకులతో pesticide తయరుచేసుకోవాలే. ప్రతి రైతు 5m x 4m తో వెర్మి-కంపోస్ట్ తయారు చేసుకోవాలె. ఒక పది మంది రైతులు గోబర్ గ్యాస్ కూడా పెట్టు కున్నారు. ఇక్కడ ప్రధాన పంటలు సోయ, మినుములు, పెసర్లు, కంది, మొక్క జొన్న, కొంత పత్తి. కొందరు గేదెలు, గొర్లు మరియు కుట్టు మిశెన్లు కూడా పెట్టుకున్నారు. రైతు సంగంలో నెలకు రెండు మీటింగ్లు జరుగుతాయి. అన్ని ఖర్చులు సంఘం ద్వారా వస్తు రూపేనా అందుతాయి.

రిలయన్స్ ఈ సేవా కార్యక్రమం ఇప్పుడు నిజామాబాదు లో 13 ఊర్లల్లో నడుస్తుంది. మరిన్ని వివరాలు తెలుసుకొని మనం ఎలా మన ఊర్లల్లో రైతులకు సాయం చేయగలమో ఆలోచిద్దాం .